# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# పరలోకము మరియు భూమి ఐక్యపర్చబడెను

# ఫిలిప్పీయులకు మరియు కొలొస్సయులకు వ్రాసిన పత్రికలలో యేసును గూర్చి నేర్చుకొనుడి

## మొదటి త్రైమాసం-2026



**జనవరి, ఫిబ్రవరి, మార్చి -2026**


గ్రంథకర్త

**క్లింటన్ వాహ్ లెన్**

అనువాదం

**చింతా ప్రకాష్**

8వ పాఠం ఫిబ్రవరి 14-20

# ప్రతి విషయములోను యేసే మొదటివాడు అతి ప్రాముఖ్యమైనవాడు

## సబ్బాతు మధ్యాహ్నము ఫిబ్రవరి 14

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది కాం. 1:26,27; కొలొస్స 1:15-17; ఎఫెసి 1:22; కొలొస్స 1:18.**

**కంఠతవచనం : "ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడైయున్నాడు. ఏలయనగా ఆకాశమందున్నవియు, భూమియందున్నవియు, దృశ్యమైనవి గాని, అదృశ్యమైనవిగాని, అది సింహాసనములైనను, ప్రభుత్వములైనను, ప్రధానులైనను, అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజించబడెను. సర్వమును ఆయన ద్వారాను, ఆయనను బట్టియు సృజింపబడెను. ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు. ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు" (కొలొస్సయు 1:15-17).**

ఈ వారము మనము పౌలు కొలొస్సయులకు వ్రాసిన పత్రికను అధ్యయనము చేయడం ప్రారంభిద్దాము. ఈ త్రిమాసములోని 1, 2 పాఠములలో మనము ఇప్పటికే కొలొస్సయి పత్రికను గూర్చి కొంతవరకు చర్చించుకున్నాము. 2వ పాఠములోని గురువారం భాగములో కొలొస్సయి పట్టణములోని క్రైస్తవుల కొరకు పౌలు ప్రార్థన చేయుటను గూర్చి చూసాము (కొలొస్సయి 1:9–12) కొలొస్సయి 1:12,13లో పౌలు దేవుని యొక్క రాజ్యమును సాతాను యొక్క రాజ్యముతో పోల్చి చూసెను. దేవుని రాజ్యము వెలుగుతోను సాతాను రాజ్యము చీకటితోను పోల్చెను. సాతాను యొక్క అధికారము నుండి దేవుడు మనలను రక్షించెను. దేవుడు మనలను తన రాజ్యమునకు చెందిన సభ్యులముగా చేసెను. యేసును బట్టి తండ్రియైన దేవుడు కూడా మన పాపములను క్షమించెను (కొలొస్సయి 1:13,14).

యేసు మన దేవుడు. ఆయన మనలను సృష్టించెను. ఈ దేవుడే మనలను రక్షించువాడు. మనము యేసును నమ్మినపుడు, దేవుడు మనలను సాతాను యొక్క రాజ్యము నుండి తీసివేస్తాడు. దేవుడు మనలను పరలోకములో ఉన్న ఆయన కుటుంబములో సభ్యులనుగా చేయును. యేసు మనలను రక్షించుటకు అవసరమైన సమస్తమును నెరవేర్చును గనుక, దేవుడు పైన పేర్కొనిన అన్ని విషయాలను మనకు చేస్తున్నాడు.

యేసును గూర్చి కొలొస్సయి పత్రికలో పౌలు చెప్పిన కొన్ని విషయాలను ఈ వారము మనము చర్చించుకొనబోవుచున్నాము. యేసును గూర్చి మనము చర్చించుకొనబోవు ఈ వాక్యాలు బైబిలంతటిలోను బహు రమ్యమైనవి.

– ఫిబ్రవరి 21, సబ్బాతు దినమున, ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం ఫిబ్రవరి 15

## దేవుడు ఎవరైయున్నాడు అనే విషయాన్ని యేసు మనకు పరిపూర్ణముగా చూపించుచున్నాడు (ఆదికాండము 1:26,27)

మనము ఒక అద్దములోగాని ఫోటో గాని చూచినపుడు మనము ఎవరమైయున్నామో ఒక నకలును చూస్తాము. అయితే ఒక ఛాయా పటము చదునుగా ఉంటుంది. ఒక విగ్రహము ఛాయా పటము కన్నా మేలైన మాదిరి. ఒక రాయిని గాని లేక మ్రానునిగాని ఒక శిల్పి ఒక వ్యక్తి యొక్క విగ్రహము చెక్కగలడు. ఒక మనిషి యొక్క రూపము ఏవిధముగా ఉంటుందో అదే విషయాన్ని ఒక ఛాయా పటము కన్నా ఒక విగ్రహము చాలా మెరుగుగా చూపిస్తుంది. అయితే సజీవమైన ఊపిరి పీల్చుకున్న మనిషితో ఒక విగ్రహము సమానమైనదిగా ఉండదు. యేసు ఒక సజీవమైన ఊపిరి పీల్చుకొనుచున్న దేవుని యొక్క ప్రతి లేక నకలు అని బైబిలు బోధించుచున్నది. అందువలన దేవుడు ఎవరైయున్నాడు అనే విషయాన్ని మనకు ఖచ్చితముగా యేసు చూపించుచున్నాడు.

**ఆదికాండము 1:26,27; ఆదికాండము 5:3; 1కొరింథి 15:49; 2కొరింథి 3:18; హెబ్రీ 10:1 చదువుడి. ఈ వాక్యాలలోని ప్రతి వచనము దేనిని గూర్చి మాట్లాడుచున్నది. ప్రతి లేక నకలు అంటే ఏమిటి? అది దేనినుండి చేయబడెనో దానివలెనె ఏవిధముగా ఉంటుంది? దేవుని యొక్క ప్రతి నకలుగా కచ్చితముగా యేసు ఎలా ఉంటాడు? అదే సమయములో యేసు ఎందువలన ఒక ప్రతి లేక నకలు కన్నా ఎక్కువైనవాడుగా ఉన్నాడు?**

ఆయన రూపము వలెనె మానవులు కూడా ఉండాలని, దేవుడు మానవులను సృష్టించెను. మనకు దేహములున్నవి. మనము ఆలోచించగలము. అనుభవించగలము. స్పర్శించగలము మరియు ప్రేమించగలము. మనకు ఇతరులతో బాంధవ్యములు అవసరము. మనము దేవుని నకలుగా ఉన్నాము కాబట్టి ఈ విధముగా సృష్టింపబడితిమి. అదే సమయములో అన్ని విషయాలలో దేవునికి సమానముగా లేము. అందుచేత మనము దేవునికి ఒక పరిపూర్ణమైన నకలు కాదు. మనము దేవుని యొక్క భాగాలను మాత్రమే చూపించగలము. అయితే అదృశ్యమైన దేవునిని చూచుటకు యేసు మనకు సహాయము చేయును. యేసు ఈ విధముగా చెప్పెను – "యేసు ఫిలిప్పు నేనింత కాలము మీ యొద్ద యుండినను నీవు నన్ను ఎరుగవా? నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడు. గనుక తండ్రిని మాకు కనుపరచుమని యేల చెప్పుచున్నావు?" (యోహాను 14:9) దేవుని యొక్క స్వభావమునకు (మనస్సు, హృదయము మరియు ఆయన ఆత్మ) యేసు పరిపూర్ణమైన ప్రతి లేక నకలు (హెబ్రీ 1:3) దేవుడే ఏమి తలంచునో యేసు చెప్పగలడు. దేవుడు ఎవరైయున్నాడో యేసు మనకు చూపించాడు.

తండ్రి ఎవరో ఎందుకు మనకు యేసు చూపిస్తున్నాడు? జవాబు కొరకు మత్తయి 11:27 మరియు యోహాను 1:1,2,14,18 చదువుడి.

తండ్రితో యేసుకున్న బాంధవ్యమును గూర్చి ఆయన మాట్లాడిన ఇతర విషయాలను గమనించండి. "నా తండ్రి పనిచేయుట ఎన్నడు మానడు. అందుచేత నేనును పనిచేస్తూ ఉంటాను" (యోహాను 5:17).

– నేను నా తండ్రియు ఏకమైయున్నాము (యోహాను 10:30)

– నా ద్వారానే తప్ప తండ్రి యొద్దకు ఎవడును రాడు (యోహాను 14:6)

యేసు తనను గూర్చి మాట్లాడేటప్పుడు పదేపదే దేవుని యొక్క నామమును ఉపయోగించెను. దేవుడనగా "నేను ఉన్నవాడను అనువాడనైయున్నవాడు" (నిర్గమ 3:14) యేసు చెప్పెను "నేను లోకమునకు వెలుగైయున్నాను" (యోహాను 8:12). "నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని" (యోహాను 10:11; యోహాను 10:14; 11:25; 14:11; 8:58 చదువుడి)

**సోమవారం** **ఫిబ్రవరి 16**

## కుమారుడు అన్నిటికంటె ముందుగా జన్మించినవాడు (కొలొస్సయుల1:15-17)

నూతన నిబంధనలో "ఫస్టు బోర్న్" "ముందుగా జన్మించినవాడు" అనే పదము ఎల్లప్పుడు యేసును సూచించుటకు వాడబడిన పదము (లూకా 2:7; రోమా 8:29; హెబ్రీ 1:6 మరియు ప్రకటన 1:5 చదువుడి) నేడు మనము "ముందుగా జన్మించినవాడు" అనే పదమును ముందుగా జన్మించిన ఒక కుమారుడు అనే అర్థమునిచ్చే విధముగా ఉపయోగించబోవుచున్నాము. అయితే బైబిలులో తన సహోదరీ సహోదరులకన్నా ముందు పుట్టిన కుమారుడు అనే భావము ఆ పదమునకు లేదు. ఇంకా లోతుకు వెళ్ళినట్లయితే తన తండ్రితో కుమారునికున్న ప్రత్యేక బాంధవ్యము తెలియజేసే పదముగా బైబిలు ఆ పదమును ఉపయోగించినది. చిన్న కుమారులు వారికన్నా పెద్ద వారైన అన్నలకన్నా ఎక్కువ శక్తిమంతులుగా నిరూపించుకున్న అనేక ఉదాహరణలను బైబిలు మనకు అందిస్తున్నది. బైబిలులో పేర్కొనిన అటువంటి ఉదాహరణలు ఏవనగా, ఇస్సాకు, యాకోబు, యోసేపు దావీదు కూడా ఒక చిన్న కుమారుడు తన అన్నలకన్నా ఎక్కువ శక్తివంతులైన ఉదాహరణలో చేర్చబడినవాడె. దావీదుకు 7గురు సహోదరులున్నారు. దావీదు కన్నా తన సహోదరులందరు పెద్దవారె. అయితే దావీదును, దేవుడు రాజుగా ఎన్నికచేసెను (1సమూ. 16:10-13) అందుచేత దేవుడు దావీదును ప్రధమముగా పుట్టిన తనకుమారుడుగా ఎంచుకొనెను. భూమి మీద ఉన్న రాజులందరికంటె, దేవుడు దావీదును ఎక్కువ శక్తివంతమైన రాజుగా చేసెను. (కీర్తన 89:27) ఇంకా దేవుడు మోషేతో ఇశ్రాయేలు ముందుగా జన్మించిన తన కుమారుడని చెప్పెను. (నిర్గమ 4:22) ఈ వాక్యాలన్నియు 'ముందుగా జన్మించిన' అనే పదమునకు అర్థమును చూపించుచున్నవి. 'మొదట జన్మించినవాడు' అనగా ఎక్కువ ప్రాధాన్యత కలిగినవాడు. మరియు ఇతరులకన్నా శక్తిమంతుడు అనే భావము తెలియజేస్తుంది.

**కొలొస్సయి 1:15-17 చదువుడి. పరలోకములోను, భూమి మీదను, సమస్తము మీదను అధికారముగల యేసు మొదటగా జన్మించినవాడని పిలువబడుటకు పౌలు చూపిన కారణములు ఏమిటి?**

యేసు దేనిని సృష్టించక ముందు దేవుడు యేసు సృష్టించెను అని పౌలు చెప్పుటలేదు. యేసు సమస్తమును తన కొరకు మరియు తన సొంత శక్తితో చేసెనని పౌలు చెప్పుచున్నాడు.

(కొలొస్సయి 1:16) అందుచేత దేవుడు యేసుతో పరలోకమును మరియు భూమిని సృజించెను అని పౌలు చెప్పుచున్నాడంటే యేసు పరలోకమును మరియు భూమిని సృజించెను అని పౌలు యొక్క అర్థము. ఎఫెసి 3:9; యోహాను 1:1–3; మరియు ప్రకటన 4 చదువుడి. మనము చూడగలిగినది మరియు మనము చూడలేనివి సర్వమును యేసు సృజించెను. జీవించుచున్న మరియు పనిచేయుచున్న సమస్తమును యేసు ఉనికిలో ఉంచుచున్నాడు. సమస్తము మీదను అనగా దేవదూతలు సహా యేసుకు అధికారము కలదు (ఎఫెసి 3:10; 6:12) సర్వమును సృజించకముందే యేసు సజీవుడుగా ఉన్నవాడు అని పౌలు చెప్పాడు. (కొలొస్స 1:17).

యేసు "మొదటగా పుట్టినవాడు" అని పిలువబడుటకు పౌలు మరొక కారణమును చూపించుచున్నాడు. యేసు సర్వమును జత చేయుచున్నాడని పౌలు చెప్పుచున్నాడు. యేసు మనలను సృజించెను మనలను రక్షించును గనుక యేసు సర్వమును జతచేయగలిగే పని చేయగలడు.

**దేవుడు మనలను సృజించెను. మనకొరకు మరణించెను. దేవుడు మనకు అనుగ్రహించిన ఈ పదమునకు జతగా మన మంచి ప్రవర్తనను కలపగలమా? సిలువ మీద ఇప్పటికే యేసు చేసిన కార్యమునకు మన క్రియలను కలపగలమా? దేవుడు చేసిన కార్యములకు మనుష్యుల యొక్క క్రియలను, ప్రవర్తనను కలపాలనే భావము ఎందువలన చాలా తప్పు?**

**మంగళవారం** **ఫిబ్రవరి 17**

## మాదిరికున్న బలము

**ఎఫెసి 1:22 మరియు కొలొస్స 2:10 చదువుడి. ఈ వాక్యాలలో యేసు శిరస్సై యున్నాడు అని పౌలు చెప్పాడు. ఈ చిహ్నము యొక్క అర్థమేమి? యేసుక్రీస్తు సంఘమునకు శిరస్సయియున్నాడు అని పేర్కొనుటలో పౌలు అర్థమేమిటి? (ఎఫెసి 5:23).**

ఏదైనా ఒక వ్యవస్థలో ఉన్నత నాయకత్వములో ఉన్న మనిషిని "హెడ్" అనగా "శిరస్సై" యున్నాడు అనే పదమును తరచుగా ఉపయోగిస్తారు. పాత నిబంధన మరియు క్రొత్తనిబంధన ఈ రెండు కూడా ఈ చిహ్నమును అనేకసార్లు ఉపయోగించెను. ఈ క్రింద ఇవ్వబడిన ఉదాహరణలలో "శిరస్సు" మరియు "నాయకులు" అనే పదములను గమనించుడి.

1. నిర్గమ 18:25 : "మోషే.........................................................................

2. సంఖ్యా 31:26 : ......................................................................

3. ద్వితియో 28:13 : ఇశ్రాయేలీయులు గనుక దేవునికి విధేయులై నడుచుకొనిన యెడల వారిని ఇతరులను అనుసరించే వారినిగా కాక నాయకులనుగా చేయుదును అని దేవుడు చెప్పెను.

4. యెషయా 7:8 : ......................................................................

5. హోషేయా 1:11 : ...................................................................................

6. మీకా 3:9 : ...........................................................................................

7. 1కొరింథి 11:3 : ...............................................................................

అందుచేత యేసు క్రైస్తవ సంఘమునకు శిరస్సై యున్నాడు లేక నాయకుడైయున్నాడు. ఆయన నాయకుడుగా సంఘమును నడిపించును. యేసు సంఘమునకు బోధించును. సంఘము ఎదుగుటకు అనగా అభివృద్ధి చెందుటకు ఆయన సహాయము చేయును. సంఘమునకు సమాధానమును అనుగ్రహించును.

**1కొరింథి 12:12-27లో క్రైస్తవ సంఘమును "ఒక శరీరమైయున్నదని" పౌలు మాట్లాడుచున్నాడు. సంఘమును గూర్చి ఈ చిహ్నము ఏమి బోధిస్తుంది?**

"శిరస్సు" లేకుండా శరీరము జీవము కలిగియుండలేదు. అదే రీతిగా సంఘమునకు యేసు లేనియెడల అది జీవము కలిగియుండదు. శరీరములో ఏదైనా ఒక భాగము గాయపడినను లేక కోల్పోయినను ప్రాణమునకు అపాయము వాటిల్లును. మనము దేనినైనా పోగొట్టుకుంటే అప్పుడు అది ఎంత ప్రాముఖ్యమో అర్థమవుతుంది. అప్పటి వరకు దాని విలువ మనము గ్రహించకపోవచ్చు.

**మీరు గనుక ఒక కాలు గాని, కన్ను గాని పోగొట్టుకొనవలసి వస్తే, ఈ రెండింటిలో దేనిని పోగొట్టుకొనుటకు మీరు ఇష్టపడుదురు. సంఘానికి ప్రతి సభ్యుడు చాలా విలువైనవాడనే విషయములో మీ జవాబు మీకేమి బోధిస్తుంది?**

**బుధవారం** **ఫిబ్రవరి 18**

## యేసు : "శిరస్సు" మరియు "ఆదియైయుండెను" (కొలొస్సయి 1:18)

**యేసు మన "శిరస్సు" లేక 'నాయకుడు' అని పౌలు చెప్పుచున్నాడు. యేసు పరలోకములోను భూమి మీదున్న సమస్తమును సృజించెను గనుక ఆయన సర్వమునకు ఆదియైయుండెను. కొలొస్సయిలకు పౌలు వ్రాసిన పత్రికలో ఈ రెండు భావాలు ఏవిధంగా జత చేయబడ్డాయి? జవాబు కొరకు కొలొస్స 1:18 చదువుడి.**

హెబ్రీ భాషలో "శిరస్సు" మరియు "ఆదియై యుండెను" అనే ఈ రెండు పదములు జత చేయబడెను. "ఆదియందు" అనే మాటను బైబిలులో మొదటిసారి ఆదికాండము 1:1లో ఉపయోగించబడెను. "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆది 1:1) ఈ భూమి యేసు యొక్క స్వాధీనములో ఉన్నది. ఆయన క్రైస్తవ సంఘమునకు నాయకుడైయుండెను.

గ్రీకు భాషలో "ఆదియందు" అనే పదమును అనేక అర్థములు వచ్చే విధముగా వాడుకొనవచ్చును. కొలొస్సయి 1:18లో 'ఆదియందు' అనగా క్రైస్తవ సంఘమును ఆరంభించెను అనే అర్థమును కలిగియున్నది. అదే రీతిగా భూమి మీద మరియు పరలోకములో ఉన్న జీవమంతయు ఆయన వలననే ఆరంభమయ్యింది.

యేసు మృతులలో నుండి లేచినప్పుడు (రోమా 6:3,4) ఆయన నూతన జీవమును అనుగ్రహించువాడుగా ఎంచబడెను. పాపమునకు చెల్లించవలసిన శిక్ష 'మరణము' అయితే యేసు మరణము మీద చేసిన పోరాటములలో ఆయన విజయము పొందెను. అందుచేత ఆయనకు నూతన జీవమును నూతన హృదయమును అనుగ్రహించుటకు ఆయనకు అధికారము కలదు. ఈ భావాలు ఎందుకు యేసు "ఆదియై యుండి, మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను" అనే విషయాలను అర్థము చేసుకొనుటకు మనకు సహాయపడును (కొలొస్సి 1:18) అయితే మృతులలో నుండి లేచిన వారిలో యేసు ప్రథముడు కాడు (మోషే మొదటి వ్యక్తి) మోషే యొక్క దేహము కొరకు సాతానుడు యేసుతో పోరాడెను (యూదా 1:9) అయితే పౌలు యేసు యొక్క పునరుత్థానము అనే అంశమును ఉపయోగించి ప్రాముఖ్యమైన బైబిలు సత్యమును అర్థము చేసుకొనుటకు బోధించెను. యేసు యొక్క పునరుత్థానము లేకుండా, మరి వేరే వారెవరునూ మృతులలోనుండి లేవలేరు.

అన్ని విషయాలలో యేసు మొదటివాడు, ముఖ్యుడుగా నిరూపించుటకు పౌలు చూపించిన కారణములను పరిశీలిద్దాము.

1. కనిపించని దేవునికి యేసు ఒక పరిపూర్ణమైన మాదిరి.
2. యేసు సర్వమును సృజించెను.
3. ఏమియు సృజించబడకముందే యేసు జీవించుచున్నాడు.
4. సంఘానికి యేసు నాయకుడైయున్నాడు.
5. యేసు ఆయనలో మనలను నూతన పరచును.
6. పాపము, మరణముపై యేసు చేసిన పోరాటములో యేసు గెలిచెను. అందుచేత మృతులైన వారిని జీవములోనికి లేపుటకు యేసునకు అధికారము కలదు.
7. యేసు భూమిని తన ఆధీనములో ఉంచుకొనెను.

**నీ జీవితమును యేసు తన ఆధీనములో ఉంచుకొనుటకు నీకు సంబంధించిన ఏ విషయాలను మార్పు చేయుటకు దేవునిని నీవు అనుమతిస్తావు?**

## గురువారం ఫిబ్రవరి 19

## దేవునితో సమాధానముగా జీవించుట (కొలొస్సయి 1:19, 20)

**కొలొస్సయి 1:19, 20 చదువుడి. మనము దేవునితో సమాధానముగా జీవించుటకు సిలువ మనకు ఏవిధముగా సహాయపడును?**

కొలొస్సయి 1:19, 20తో పౌలు ఈ విధముగా చెప్పెను. "ఆయనయందు సర్వ సంపూర్ణత నివసింపవలెననియు ఆయన సిలువ రక్తము చేత సంధిచేసి, ఆయన ద్వారా సమస్తమును, అవి భూలోక మందున్నవైనను, పరలోకమందున్నవైనను వాటినన్నిటిని ఆయన ద్వారా తనతో సమాధానపరచుకొనవలెననియు, తండ్రి అభీష్టమాయెను" (కొలొస్సయి 1:19, 20) యేసునందు తన స్వభావమును పెట్టుటకు దేవుడు నిశ్చయించుకొనెను. యేసునందు

పెట్టాలనుకున్న ఆ స్వభావము నిజముగా ఏమైయున్నది? యెహోవా ఈలాగు వివరించెను. యేసు దేవుని యొక్క కృప కనికరము, పాపక్షమాపణ, ప్రేమ మరియు పాపముపై అధికారము మరియు సత్యముతో నింపబడెను (యోహాను 1:14).

దేవుని యొక్క స్వభావము లేక కృపలో ఆయన ప్రేమ, పాపమును క్షమించే గుణము మరియు ఆయన సహనము కలిగి మెలగుట వీటన్నిటికంటె ఇంకా అనేకమైన విషయాలు దేవుని స్వభావములో ఉన్నవి. నూతన విషయాలను సృజించగలిగే శక్తి ఆయనకున్నది. ఆయన పాత విషయాలను నూతనపర్చగలడు. పాప సమస్యను మరియు మరణ సమస్యను తీర్చగలడు. దేవుడు ఈ భూమి మీదున్న ప్రజలను ఎంతో ప్రేమించెను. గనుక "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16).

యేసు మరణించవలసిన అవసరము ఉన్నది. ఆ ఒక్క మార్గము ద్వారానే దేవుడు పాపులను రక్షించగలడు. దేవుడు మనలను చాలా ఎక్కువగా ప్రేమించుట వలన యేసు సిలువ మీద మరణించుటకు అనుమతించెను. దేవుడు ఈ కార్యమును మన కొరకు, పరలోకమందున్న వారికి ఈ భూలోకములో ఉన్న ప్రతి వారికి పాపులయెడల ఆయనకున్న ప్రేమకు సాక్ష్యముగా చేసెను. అందువలననే పౌలు ఈ విధముగా చెప్పెను (1కొరింథీ4:9).

"పరలోకమందున్న మనుష్యులు యేసు సిలువ మీద వ్రేలాడుట చూచిరి. ఆశ్చర్యమునకు, విచారమునకు గురైరి. సాతానుడు దేవునికి వ్యతిరేకముగా పాపము చేసెను. సాతానుతో జత కట్టిన ప్రతివారు దేవునికి వ్యతిరేకముగా పాపము చేయుచున్నారు. దేవుడు ప్రేమై యున్నాడు.  అయితే ఆయన మహిమ పాపులను నాశనము చేయును. పాపులను దేవుడు సమస్తమును కాల్చివేయగల అగ్నితో సమానుడు లేక కాల్చి వేయగల శక్తిమంతుడు. దేవునికిని, సాతానుకును ప్రపంచ వ్యాప్తముగా సంభవించిన యుద్ధము ఆరంభమైనప్పుడు ఈ భావమును దేవదూతలు అర్ధం చేసుకోలేకపోయారు.

"అయితే ప్రపంచ వ్యాప్తముగా దేవునికిని సాతానుకు మధ్య సంభవించిన యుద్ధము ముగిసినప్పుడు ఈ బైబిలు సత్యమును ప్రతి ఒక్కరు అర్ధము చేసుకుంటారు. అంతట పాపులను రక్షించాలనే దేవుని యొక్క ప్రణాళిక అర్ధమవుతుంది. ఆ సమయములో దూతల సమూహమంతయు, మానవులు దేవుని యొక్క ప్రేమను మరియు జ్ఞానమును అర్ధము చేసుకుంటారు" –ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష పుటలు 760, 764.

## శుక్రవారం ఫిబ్రవరి 20

## అదనపు అధ్యయనం

తండ్రి దేవుడైయున్నాడు. ఆయన కనికరము, ప్రేమ మరియు క్షమించే గుణముతో నిండియున్నాడు. ఆయన మన నేత్రములకు కనబడనివాడు (అదృశ్యుడు).

పరిపూర్ణముగా తండ్రిని మనకు యేసును చూపించుచున్నాడు. యేసును గూర్చి బైబిలు ఈ విధముగా చెప్పుచున్నది. "యేసు దేవుని మహిమ యొక్క తేజస్సువైయున్నాడు.

తలంపులు, భావములు, ప్రవర్తనలోను (హెబ్రీ 1:3) –ఎలెన్ జి వైట్, సువార్త పరిచర్య పుట 64.

"యేసుక్రీస్తు శాశ్వతకాలము జీవించువాడు. యేసును ఎవరూ సృజించలేదు. ఆయన ఎల్లప్పుడు దేవుని కుమారుడైయుండెను. ఆయన ఎల్లప్పుడు సజీవుడైయున్నాడు. యేసు మాట్లాడెను. నిత్యుడగు తండ్రితో చాలా సన్నిహిత సహవాసమును ఎల్లప్పుడు కలిగియున్నట్లు ఆయన మనకు చెప్పుచున్నాడు.

"ప్రతి విషయములోను యేసు దేవునితో సమానముగా ఉన్నవాడె. యేసుకు ఆరంభము అంతములేదు. ఆయన సర్వశక్తిమంతుడు. శాశ్వతకాలము నిలిచియుండు కుమారుడు. యేసు ఎల్లప్పుడు జీవించియున్నాడు. ఆయన సజీవుడు. శాశ్వతకాలము జీవించువాడు– ఎలెన్ జి వైట్, సువార్త పరిచర్య, పుట 615.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. యేసును గురించి మరికొంత ఆలోచించుడి. ఏవిధముగా ఆయన చిరకాలము జీవించువాడైయున్నాడు. యేసు దేవుడు కాని యెడల ఏమి జరుగును? యేసు శాశ్వత కాలము జీవించువాడు కాని యెడల ఏమవుతుంది? తండ్రియైన దేవుడు యేసును సృజించియుంటే ఏమవుతుంది? యేసు ఏమైయున్నాడో ఆవిధముగా శాశ్వతకాలము ఉండని వాడైతే ఏవిధముగా ఆయన పాపులను రక్షించగలడు? యేసు దేవుని కుమారుడు అనే ఈ బైబిలు సత్యము ఎందువలన చాలా ప్రాముఖ్యమైనది?
2. యేసును గూర్చిన శుభవార్తను గురించి, పాపులను రక్షించాలనెడి దేవుని యొక్క ప్రణాళికను గూర్చి ఆలోచించుడి. ఈ అంశములన్నిటిలోను మనము చేర్చబడితిమి. అయితే పరలోకములో ఉన్న మనుష్యులు, దేవదూతలు జీవితాలు కూడా అందులో భాగమైయున్నవి? ప్రపంచ వ్యాప్తముగా దేవునికిని మరియు సాతానుకును మధ్య సంభవించిన యుద్ధములో ఏమి సంభవించినది అనే విషయములో పరలోకములో ఉన్న ప్రతివారు ఎల్లప్పుడు ఎందుకు గుర్తుంచుకోవాలి? అవును సిలువ మనలను ఆశ్చర్యములోనికి నెట్టివేయును. అయితే యేసు ఈ భూమి మీదకు రాకముందు నుండి పరలోకములో ఉన్న దేవదూతలకు మనుష్యులకు ముందుగానే తెలుసు. ఆయనను వారందరు ఆరాధించాలి. వారిని ఆయన సృజించెను. యేసును సిలువ మీద వ్రేలాడుచుండగా చూచి దేవదూతల యొక్క ఆలోచనలు ఏవిధముగా ఉండి ఉంటాయని మీరు అనుకొనుచున్నారు?
3. తండ్రి కుమారుడు చిరకాలము జీవించియున్నారు అని కొందరు నమ్మని వారికి ఏమి చెప్పెదరు? ఈ అభిప్రాయము ఎందువలన చాలా ప్రాముఖ్యమైనది? తండ్రి కుమారుడు ఎల్లప్పుడు కలిసే ఉంటారనే విషయాన్ని ఎవరైనా ఒకరికి ఏవిధముగా వివరిస్తావు? (సిలువ మీద ఉన్నపుడు ఆ కొద్ది సమయములో తప్ప మిగిలిన కాలమంతయు యేసు తన తండ్రితో ఉన్నాడు).

❋✶❋